క్లుప్తంగా

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

భువనగిరి : పట్టణంలో విద్యుత్ లైన్ మరమ్మతుల కారణంగా సోమవారం విద్యుత్ సరఫరాకు నిలిపివేయనున్నట్లు పట్టణ విద్యుత్ ఏఈ హరినాథ్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 7 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు పట్టణంలోని ప్రధాన రహదారి మార్గంలో న్యూబస్టాండ్ నుంచి ఎల్ఐసీ కార్యాలయం వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు తెలిపారు.

ట్యాంక్‌బండ్‌పై చాకలి ఐలమ్మ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలి

బొమ్మలరామారం : ట్యాంక్ బండ్‌పై తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని రజక సంఘం మండల అధ్యక్షుడు ముదిగొండ శ్రీనివాస్ అన్నారు. మండల కేంద్రంలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో భూపాల్, భరత్ కుమార్, లింగం,అనిల్, బాలకృష్ణ,జంగయ్య, పాపులు, లింగయ్య, నర్సింహ, రాములు, నగేష్ పాల్గొన్నారు.

హామీలు అమలు చేయాలి

చౌటుప్పల్ : మునుగోడు ఉప ఎన్నిక సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చే యాలని డిమాండ్ చేస్తూ బీఎస్పీ ఆధ్వర్యంలో ఆదివారం మండలంలోని కొయ్యలగూడెం నుంచి పీపల్‌పహాడ్ గ్రామం వరకు నిరసన పాదయాత్ర నిర్వహించారు. కార్యక్రమంలో ఆ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ అంథోజు శంకరాచారి, బీఎస్పీ నాయకులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ గ్రామ కమిటీ ఎన్నిక

తుర్కపల్లి: మండలంలోని వీరారెడ్డిపల్లి గ్రామంలో ఆదివారం కాంగ్రెస్ పార్టీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ కమిటీని ఎన్నుకున్నారు. గ్రామశాఖ అధ్యక్షుడిగా పార్వతి భిక్షపతి, బీసీ సెల్ అధ్యక్షుడిగా తాటికొండ వెంకటేశం, ప్రధాన కార్యదర్శిగా పిడిశెట్టి వేమరాజు, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా నాగార్జున, ఉపాధ్యక్షుడిగా చింతకింది నర్సింహులు, ఆలకుంట రవిని ఎన్నుకున్నారు. యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా అక్కరం ప్రణయ్‌రాజును ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో వీరారెడ్డిపల్లి ఎంపీటీసీ కానుగంటి శ్రీనివాస్‌యాదవ్, వెంకటేశం గౌడ్, రాజు, కనకరాజు, నర్సింహులు, గుర్రాల లక్ష్మీనారాయణ, వీరయ్య, మహేందర్, మహేశ్, కనకయ్య, రాజలింగం, మహేందర్ పాల్గొన్నారు.

గొల్ల కాపరుల సంఘం..

మోటకొండూర్: మండలంలోని కాటేపల్లి గ్రామ మల్లికార్జున గొల్లకాపరుల సహకార సంఘం నూతన కమిటీ ఆదివారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా ఎమ్మె పరమేష్, ఉపాధ్యక్షుడిగా మంత్రి శ్రీనివాస్, కార్యదర్శిగా బండ జహంగీర్, కార్యవర్గ సభ్యులుగా బడిక మల్లేష్, గౌర పరమేష్, మంత్రి ఉదయ్, కానుగంటి అనిల్, మల్లెల శ్రీనివాస్‌లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. కార్యక్రమంలో సర్పంచ్ మంత్రి రాజు, సోములు, మల్లయ్య, బండ యాదగిరి, అచ్చాలు, అయిలయ్య పాల్గొన్నారు.

పాల సంఘం కమిటీ..

గుండాల : మండలంలోని మాసాన్‌పల్లి గ్రామానికి చెందిన చిర్ర భాగ్యమ్మను పాల సంఘం సొసైటీ చైర్మన్‌గా ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు ఎలిపెద్ది ఉమ, కంది రేవతి పాల్గొన్నారు.

పద్మశాలీల సమస్యల పరిష్కారానికి కృషి

చౌటుప్పల్ : పద్మశాలీల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని పద్మశాలీ యువజన సంఘం జిల్లా ఇన్‌చార్జ్‌గా నియమితులైన మండల పరిధిలోని చిన్నకొండూర్ గ్రామానికి చెందిన దోర్నాల గజేందర్ అన్నారు. ఆదివారం యాదగిరిగుట్టలో జరిగిన సమావేశంలో ఆయనను పద్మశాలీ యువజన సంఘం జిల్లా ఇన్‌చార్జ్‌గా ఎన్నుకున్నారు. కార్యక్రమంలో కందగట్ల స్వామి, మచ్చ ప్రభాకర్, చిక్క వెంకటేశ్వర్లు, భిక్షపతి, పాండురంగం పాల్గొన్నారు.

జిల్లా ప్రధాన కార్యదర్శిగా కృష్ణ..

తెలంగాణ ప్రాంత పద్మశాలీ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శిగా మండలంలోని కొయ్యలగూడెం మాజీ సర్పంచ్ మాచర్ల కృష్ణ నియమిస్తూ ఆదివారం యాదగిరిగుట్టలో నిర్వహించిన సమావేశంలో ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా కృష్ణ మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన వారికి కృతజ్ఞతలు తెలిపారు.

మోత్కూరు : మోత్కూరు మున్సిపల్ కేంద్రానికి చెందిన పోచం సోమయ్యను పద్మశాలీ సంఘం యాదాద్రి భువనగిరి జిల్లా ప్రధాన కార్యదర్శిగా, మోత్కూరుకు చెందిన పోచం కన్నయ్యను జిల్లా ఉపాధ్యక్షుడిగా నియమిస్తూ ఆదివారం యాదగిరిగుట్టలో జరిగిన అఖిల భారత పద్మశాలి సంఘం సమావేశంలో జాతీయ అధ్యక్షులు కందగట్ల స్వామి, తెలంగాణ ప్రాంత రాష్ట్ర అధ్యక్షులు మచ్చ ప్రభాకర్ రావులు నియామక పత్రాలు అందజేశారు.

చేనేత కార్మికులకు ఆర్థిక చేయూత

భూదాన్‌పోచంపల్లి : పట్టణ కేంద్రంలో టైఅండ్ డై అసోసియేషన్ అధ్యక్షుడు, పద్మశాలీ సంఘం జిల్లా కార్యనిర్వాహక అధ్యక్షుడు తడక రమేశ్ సహకారంతో ఆదివారం ఐదుగురు నిరుపేద చేనేత కార్మికులకు ఏడాది వరకు త్రిఫ్ట్ ఫండ్ పథకంలో కార్మికుడి వాటా పొదుపు డబ్బులు 10వేల చొప్పున మొత్తం రూ. 50 వేల చెక్కును టై అండ్ డై అసోసియేషన్ కోశాధికారి ముస్కూరి నర్సింహ, కార్యవర్గసభ్యుడు సీత లక్ష్మణ్, చేనేత కార్మిక సంఘం అధ్యక్షురాలు మెరుగు శశికళ, చేనేతజన సమాఖ్య రాష్ట్ర నాయకుడు చింతకింది రమేశ్, వలందాసు ప్రవీణ్ చేతుల మీదుగా అందజేశారు. కార్యక్రమంలో సూరెపల్లి రాము, సీత భవానీ, వలందాస్ సత్యనారాయణ, దేవతల సతీష్, వలందాస్ నవీన్, తంగెళ్ల మల్లేశ్, చంద్రశేకర్, భోగ గణేశ్, మూశం గోవర్ధన్ పాల్గొన్నారు.

రోడ్లపై విక్రయాలు ఇంకెన్నాళ్లో..!

- ఇంటిగ్రేటెడ్ మార్కెట్ ఏర్పాటుకు రూ.2కోట్లు మంజూరు
- స్థలం అందుబాటులేక ప్రారంభం కాని పనులు
- రోడ్లపైనే కూరగాయలు, మాంసం విక్రయాలు
- ఇబ్బందులు పడుతున్న వ్యాపారులు, వినియోగదారులు



రోడ్లపైన కూరగాయలను విక్రయిస్తున్న వ్యాపారులు

భూదాన్‌పోచంపల్లి : పట్టణంలో సమీకృత మార్కెట్ ఏర్పాటులో తీవ్ర జాప్యం జరుగుతోంది. మున్సిపాలిటీ పరిధిలో ఇంటిగ్రేటెడ్ మార్కెట్ నిర్మాణానికి రెండేళ్ల క్రితం ప్రభుత్వం రూ.2 కోట్ల నిధులను మంజూరు చేసింది. నిర్మాణ పనులు చేపట్టేందుకు టెండర్లు సైతం పూర్తి చేశారు. కానీ మార్కెట్ ఏర్పాటుకు ప్రభుత్వ స్థలం అందుబాటులో లేకపోవడంతో నిర్మాణ పనులు స్థల పరిశీలన దశలోనే నిలిచిపోయాయి. ఇటీవల జలాల్‌పురంలోని సర్వే నెంబర్ 80లో రెవెన్యూ అధికారులు రెండెకరాల స్థలాన్ని పరిశీలించారు. కాగా మొదట పట్టణ కేంద్రంలోని బీసీ కాలనీలోని ఖాళీ స్థలంలో మార్కెట్‌కు ప్రతిపాదించారు. అయితే స్థానికుల నుంచి తీవ్ర అభ్యంతరాలు రావడంతో వెనక్కి తగ్గారు. ఆ తరువాత పట్టణ కేంద్ర పరిధిలోని పద్రె కాలువ సమీపంలో దేవాదాయశాఖకు చెందిన 1002, 1003 సర్వే నెంబర్‌లో గల 2 ఎకరాల భూమిని మార్కెట్ నిర్మాణం కోసమని కలెక్టర్‌కు ప్రతిపాదనలు పంపించారు. కాని దేవాదాయశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ, మార్కెట్ నిర్మాణానికి నో చెప్పారు. ఇటీవల నిరుపయోగంగా ఉన్న పోచంపల్లి ఆర్టీసీ బస్టాండ్‌ను మార్కెట్ కోసం ప్రతిపాదించారు. కానీ ఆర్టీసీ ఆస్తులను మార్కెట్‌కు ఇవ్వడానికి సంబంధిత అధికారులు సుముఖత చూపించలేదు. దీంతో మార్కెట్ నిర్మాణానికి స్థలం కొరత వేధిస్తుంది.

రోడ్లపైన విక్రయాలు..

పట్టణ కేంద్రంలో మార్కెట్‌కు స్థలం లేక చిరువ్యాపారులు చేనేత డై హౌజ్ సమీపంలో రోడ్లపైనే విక్రయాలు చేస్తున్నారు. ముఖ్యంగా ప్రతి ఆదివారం పట్టణ కేంద్రంలో పెద్ద ఎత్తున కూరగాయల సంత జరుగుతుంది. రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం, మంచాల, దండు మైలారం, మల్కాపూర్, రాపోలు, పోచంపల్లి మండలం దోతిగూడెం, భీమనపల్లి, రేవనపల్లి, శివారెడ్డిగూడెం తదితర ప్రాంతాల నుంచి 200మంది వరకు రైతులు, చిరువ్యాపారులు ఇక్కడికి కూరగాయలు, ఆకుకూరలు, ఇతర నిత్యావసర సరుకులను తెచ్చి విక్రయిస్తున్నారు. కాని ఇక్కడ కనీస సౌకర్యాలు, రాత్రివేళ విద్యుత్ దీపాలు లేక, వర్షాకాలంలో తల దాచుకోవడానికి షెడ్ లేక వ్యాపారులు, వినియోగదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

మార్కెట్ ఏర్పాటు చేస్తే బాగుంటుంది



ప్రతి ఆదివారం ఇక్కడ సంత జరుగుతుంది. గత ఐదేళ్లుగా ఇక్కడి వచ్చి కూరగాయలను విక్రయిస్తున్నాం. అయితే మార్కెట్‌లేక రోడ్డుపై పెట్టి కూరగాయలను అమ్ముకుంటున్నాం. కరెంట్ లేక రాత్రివేళలో ఇబ్బంది ఉంటుంది. ఛార్జింగ్‌లైట్లు పెట్టుకుంటున్నాం. మార్కెట్ ఏర్పాటు చేస్తే బాగుంటుంది.

–యాదమ్మ, రాయపోలు, రంగారెడ్డి జిల్లా, చిరువ్యాపారి

ఇబ్బందులు పడుతున్నాం



మార్కెట్ లేక రోడ్లపై అమ్ముకుంటున్నాం. వర్షమొస్తే ఇబ్బందులు పడుతున్నాం. వర్షం వచ్చిన రోజు కూరగాయలను అమ్ముడుపోక తిరిగి ఇంటికి తీసుకెళ్తున్నాం. లేదంటే చౌకగా అమ్ముకోవల్సి వస్తుంది. ఇక్కడ కనీస సౌకర్యాలు కల్పించడంలేదు.

–కలమ్మ, మహిళా రైతు, దోతిగూడెం, భూదాన్‌పోచంపల్లి

ముదిరాజ్‌లు అన్నిరంగాల్లో రాణించాలి



ప్రమాణ స్వీకారం చేస్తున్న కమిటీ సభ్యులు

బొమ్మలరామారం : ముదిరాజ్‌లు అన్నిరంగాల్లో రాణించాలని మత్స్య పారిశ్రామిక సహకార సంఘం జిల్లా అధ్యక్షుడు పాశం సంజయ్ బాబు, ముదిరాజ్ సంఘం జిల్లా అధ్యక్షుడు కొల్పుల హరినాథ్ అన్నారు. మండలంలోని రంగాపూర్ గ్రామంలోని ఓం శివ ఫంక్షన్ హాల్‌లో ఆదివారం నిర్వహించిన మండల నూతన కమిటీ ప్రమాణ స్వీకారోత్సవంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ముదిరాజ్‌లు ఐక్య ఉద్యమాలతోనే హక్కులు, రాజ్యాధికారం సాధించాలన్నారు. అన్ని రాజకీయ పార్టీలు తమాషా ప్రకారం ముదిరాజ్‌లకు ప్రాధాన్యం కల్పించాలన్నారు. ముదిరాజ్ సంఘం నూతన అధ్యక్షులు రాగుల బలరామ్ మాట్లాడుతూ ముదిరాజ్‌ల అభ్యున్నతికి కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ గొడుగు శోభ చంద్రమౌళి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కుషంగల సత్యనారాయణ, సంఘం రాష్ట్ర కార్యదర్శి పెంట నర్సింహ, కుక్కదువ్వు గణేష్, రవి శంకర్, పండుగ ఝాన్సీ ప్రభాకర్, లక్ష్మి నర్సయ్య, బోయిని నర్సింహ, తిరుపతి, అన్నెమైన వెంకటేష్ పాల్గొన్నారు.

డ్రెయినేజీ పనుల పరిశీలన

భూదాన్‌పోచంపల్లి : మున్సిపాలిటీ పరిధిలోని 8వ వార్డులో సీతావానిగూడెం నుంచి పోచంపల్లి వరకు ఎస్‌డీఎఫ్ రూ.20 లక్షల నిధులతో చేపట్టిన అండర్ గ్రౌండ్ డ్రెయినేజీ నిర్మాణ పనులను మున్సిపల్ వైస్ చైర్మన్ బాత్క లింగస్వామి, కౌన్సిలర్ సామల మల్లారెడ్డి పరిశీలించారు. కార్యక్రమంలో మహేశ్, తంతరపల్లి రమేశ్, శ్రీను, చెరుకు రాకేశ్, బాలకృష్ణ, మహేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

యాకన్నకు 'పండుగ సాయన్న' సేవా పురస్కారం

మోత్కూరు : కొరివి కృష్ణ స్వామి ముదిరాజ్ సేవా సమితి ఉమ్మడి నల్లగొండ జిల్లా అధ్యక్షుడు బుంగపట్ల యాకయ్య ముదిరాజ్ పండుగ సాయన్న సేవా పురస్కారానికి ఎంపికయ్యారు. సెంట్రల్ యూనివర్సిటీ ఓబీసీ తెలంగాణ రాష్ట్ర ప్రెసిడెంట్ శివ ముదిరాజ్ ఆధ్వర్యంలో ఆదివారం హైదరాబాద్‌లో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన అవార్డు అందుకున్నారు. కార్యక్రమంలో అందె బాబన్న, రమేష్, శంకరన్న, నగేష్ ఉన్నారు.

ఘనంగా బోనాల పండుగ



బోనాలు ఎత్తుకుని వస్తున్న మహిళలు

భూదాన్‌పోచంపల్లి : మున్సిపల్ పరిధిలోని 9వ వార్డులోని మార్కండేయనగర్, ప్రకాశ్‌నగర్‌లో ఆదివారం పోచమ్మదేవి బోనాల పండుగను పద్మశాలీలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు బోనాలను ఎత్తుకొని డప్పు వాయిద్యాలతో ప్రదర్శనగా వెళ్లి అమ్మవారికి నైవేద్యం సమర్పించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ భోగ భానుమతివిష్ణు, దేవాలయ కమిటీ అధ్యక్షుడు గుర్రం రామకృష్ణ, మున్సిపల్ కోఆప్షన్‌సభ్యుడు జల్ది నర్సింహ, మెరుగు శశికళ, పాండు, సూర్యప్రకాశ్, బాబు, శ్రీను, పాండు, వెంకటేశ్, సిద్దేశ్వర్, రుద్ర చంద్రప్రకాశ్, గణేశ్, సత్యానారాయణ, మహేందర్ పాల్గొన్నారు.

కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి



మోత్కూరు : ప్రచారం చేస్తున్న బీజేపీ నాయకులు

ఆలేరురూరల్ : కేంద్ర పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు సుదగాని హరిశంకర్‌గౌడ్ అన్నారు. ఆదివారం మండలంలోని టంగుటూరు గ్రామంలో మహాజన్ సంపర్క్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా ఇంటింటికీ బీజేపీ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో అల్పాకానిక్ విస్తారక్ వికాస్ కట్టా, బూత్ అధ్యక్షుడు జాలపు సురేందర్‌రెడ్డి, చింతకింది నాగరాజు, మహిళా మోర్చా నాయకురాలు జాలపు వనజారెడ్డి, రవీందర్‌రెడ్డి, అమరేందర్‌రెడ్డి, నాగరాజు, మల్లికార్జున్, సత్యనారాయణ పాల్గొన్నారు.

గుండాల : కేంద్ర పథకాలను ప్రజల్లో తీసుకెళ్లాలని ఆ పార్టీ రాష్ట్ర నాయకుడు పడాల శ్రీనివాస్ అన్నారు. ఆదివారం మండలంలోని వస్తాకొండూర్, నూనెగూడెం గ్రామాల్లో ఇంటింటికీ బీజేపీ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు మదన్‌మోహన్‌రెడ్డి, రమేష్, చంద్రశేఖర్, రామకృష్ణ, నవీన్, శేఖర్, పరశురాములు, అండాలు, శ్రీను, రాజు, నాగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మోత్కూరు : మోత్కూరు మున్సిపల్ కేంద్రంలో ఆదివారం ఇంటింటికీ బీజేపీ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా నరేంద్రమోదీ చేపట్టిన అభివద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో బీజేపీ పట్టణ అధ్యక్షులు బయ్యని రాజు, ఓబీసీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి పోచం సోమయ్య, బీజేవైఎం జిల్లా కార్యదర్శి బొల్లేటి నరేష్, నాయకులు సజ్జనం మనోహర్, టంగుటూరి వెంకన్న, శివకుమార్‌రెడ్డి పాల్గొన్నారు.

చౌటుప్పల్ : పట్టణ కేంద్రంలోని 11వ వార్డు పరిధిలో 30, 32, 33, 39 భూత్‌లలో ఆదివారం బీజేపీ ఆధ్వర్యంలో మేరా భూత్ సబ్సే మజ్బూత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం 09, 10, 11వ వార్డుల మీదుగా బైకు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఫ్లోర్ లీడర్ పోలోజు శ్రీధర్‌బాబు, నాయకులు గోశిక పురుషోత్తం, ధనుంజయ, భావనాఋషి, నోముల రఘునాథ్, జెల్ల నారాయణ, పోలోజు వెంకటాచారి, గోశిక భాస్కర్, బడుగు కృష్ణ, గోశిక చంద్రయ్య, నరహరి, బడుగు ప్రభాకర్, అప్పం జనార్దన్, సంపత్, మోహన్ పాల్గొన్నారు.

తుర్కపల్లి: మండలంలోని దత్తాయపల్లి గ్రామంలో బీజేపీ గ్రామ బూత్ అధ్యక్షుడు ధ్యానబోయిన ఎల్లయ్య ఆధ్వర్యంలో మేరా బూత్ సబ్సే మజ్బూత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు కొక్కొండ లక్ష్మీనారాయణ, మాజీ సర్పంచ్ సత్యనారాయణ, వెంకటేశం, వేణు భరద్వాజ్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



భువనగిరి : ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు



రామన్నపేట : సమ్మేళనంలో పూర్వ విద్యార్థులు

భువనగిరి : పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత బాలికల పాఠశాలకు చెందిన 2000–2001 బ్యాచ్ పూర్వ విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా నాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు షఫీ ఉన్నీషా భేగం, మల్లయ్య, జగదీష్ ప్రసాద్, పద్మావతి తదితరులు పాల్గొన్నారు.

రామన్నపేట : మండలంలోని ఇంద్రపాలనగరం (తుమ్మలగూడెం) జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన 2006–07 బ్యాచ్ పూర్వ విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆనాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. విద్యాబుద్దులు నేర్పిన గురువులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు హన్మంత్, నరహరి, కుమారస్వామి, లక్ష్మణాచారి, నర్సింహ, జానకి పాల్గొన్నారు.

యాదగిరిగుట్ట రూరల్: పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన 1980–81 బ్యాచ్ పూర్వ విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రావి భద్రారెడ్డి, బస్వరాజ్, శ్రీరాంచంద్ర, నర్సింహరెడ్డి, ముత్తయ్య, విద్యార్థులు రమేష్ బాబు, వెంకటేశ్, బాలరాజ్, బాలయ్య, నర్సింహ, కిషన్, గోపాల్, పద్మ, యశోద, శ్రీనివాస్ పాల్గొన్నారు.



యాదగిరిగుట్ట రూరల్ : ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు

రోడ్డు మరమ్మతులు చేపట్టాలి



పాదయాత్రలో పాల్గొన్న నాయకులు

రామన్నపేట : వెల్లంకి–గుంద్రాంపల్లి గ్రామాల మధ్య అధ్వానంగా ఉన్న బీటీరోడ్డుకు మరమ్మతులు చేపట్టాలని టీడీపీ రాష్ట్రకార్యదర్శి రాపోలు నర్సింహ, పార్లమెంట్ అధ్యక్షుడు కృష్ణమాచార్య అన్నారు. ఆదివారం వెల్లంకి నుండి గుంద్రాంపల్లి వరకు పాదయాత్ర చేసి నిరసన వ్యక్తం చేశారు. రైతుసంఘం పార్లమెంట్ అధ్యక్షుడు తాళ్లపల్లి సత్తిరెడ్డి ఆధ్వర్యంలో జరిగిన పాదయాత్రకు జనసేన, బీఎస్పీ నాయకులు సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ అధ్యక్షుడు యాతాకుల అంజయ్య, గణేష్, మండలఅధ్యక్షుడు యాదయ్య, పున్న వెంకటేశం, ఫజల్‌బేగ్, బలరాం కర్రె మల్లేశం, కె.సంజీవ, రాజు, మల్లేశం పాల్గొన్నారు. సంఘీభావం తెలిపినవారిలో సాయి, గూని రాజు, టి.సంజయ్, ఎడ్ల శ్రీధర్, హరీష్ పాల్గొన్నారు.

రెడ్డి కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి

వలిగొండ : రెడ్డి కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని రెడ్డి కార్పొరేషన్ మండల అధ్యక్షుడు గూడూరు జంగారెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని పులిగిల్లలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. రెడ్డి సామాజిక వర్గంలో ఉన్న పేదలకు అన్నిరంగాల్లో రిజర్వేషన్లు కల్పించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పైళ్ల మల్లా రెడ్డి, మెట్టు కొండల్ రెడ్డి, సోలిపురా సత్యనారాయణ రెడ్డి, మోహన్ రెడ్డి, సంజీవ రెడ్డి, వెంకట్ రెడ్డి, రాం రెడ్డి , చంద్రా రెడ్డ్, సత్తి రెడ్డి పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

తుర్కపల్లి: మండలంలోని రాంపూర్‌తండాకు చెందిన పానుగోత్ బుజ్జికి రూ. 56,500, రుస్తాపూర్‌కు చెందిన జిన్న కల్యాణి రూ. 22,500 చొప్పున సీఎం రిలీఫ్ ఫండ్ నుంచి మంజూరైన చెక్కులను బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పిన్నపురెడ్డి నరేందర్‌రెడ్డి అందజేశారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇన్‌చార్జ్ బద్దునాయక్, గ్రామశాఖ అధ్యక్షుడు వంకరి ప్రసాద్, బీఆర్ఎస్ మండల నాయకులు సవిరెడ్డి భూపాల్‌రెడ్డి, జిన్న మురళి, రమేశ్, ఉపాసర్పంచ్ హచ్చు, సంతోష్‌నాయక్, వీరునాయక్, వెంకటేశ్, కిషన్, శంకర్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

ధర్నాను విజయవంతం చేయాలి



భువనగిరిటౌన్ : సమావేశంలో మాట్లాడుతున్న గడ్డం వెంకటేశ్

భువనగిరిటౌన్ : ఇళ్లు, ఇళ్ల స్థలాలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ సోమవారం నిర్వహించనున్న కలెక్టరేట్ ధర్నాను జయప్రదం చేయాలని డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గడ్డం వెంకటేష్ అన్నారు. ఆదివారం జిల్లా అధ్యక్షుడు బుగ్గ నవీన్ అధ్యక్షతన జరిగిన జిల్లా కమిటీ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కలెక్టరేట్ వద్ద నిర్వహించనున్న ధర్నాను జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు పల్లె మధుకృష్ణ, ఎండీ ఖయ్యుం, జిల్లా సహాయ కార్యదర్శి చెన్న రాజేష్, జిల్లా కమిటీ సభ్యులు దేవ రాజు, ఎండీ సలీం, బండారు శ్రవణ్, రత్నం శ్రీకాంత్, సుర్కంటి బలరామ్ రెడ్డి, గండని లక్ష్మీపతి పాల్గొన్నారు.

చౌటుప్పల్ : పేదలకు ఇళ్లు, ఇళ్ల స్థలాలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ సోమవారం కలెక్టరేట్ ఎదుట నిర్వహించనున్న ధర్నాను జయప్రదం చేయాలని డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గడ్డం వెంకటేష్ కోరారు. పట్టణంలో ఆదివారం నిర్వహించిన డీవైఎఫ్ఐ కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. సమావేశంలో జిల్లా అధ్యక్షుడు బుగ్గ నవీన్, ఉపాధ్యక్షుడు పల్లె మధుకృష్ణ, నాయకులు ఖయ్యూం, రాజేష్, దేవ రాజు, సలీం, శ్రవణ్, శ్రీకాంత్, బలరాంరెడ్డి, లక్ష్మిపతి తదితరులు పాల్గొన్నారు.

నిరుపేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలి

మోత్కూరు : నిరుపేదలకు ఇళ్లు, ఇళ్ల స్థలాలు ఇవ్వాలని చేనేత కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి గుండు వెంకటనర్సు అన్నారు. ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రజా సంఘాల పోరాట వేదిక ఆధ్వర్యంలో సోమవారం కలెక్టర్ కార్యాలయం ఎదుట నిర్వహించనున్న ధర్నాను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. సమావేశంలో చేనేత కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యులు చింతకింది సోమరాజ్, జెల్లా నామ్‌దేవ్, వడ్డేపల్లి లక్ష్మణ్, జెల్లా సత్యనారాయణ, చిందం కిష్టయ్య తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లో పలువురికి చేరిక

మోత్కూరు : మున్సిపల్ కేంద్రంలోని గాంధీనగర్ కాలనీకి చెందిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పల్లె నవీన్, కడియం స్వామిలు ఆదివారం హైదరాబాద్ లో తుంగతుర్తి ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్ సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు కళ్యాణ్‌చక్రవర్తి, కౌన్సిలర్ కుమారస్వామి, దాసరి ప్రవీణ్, సైదులు, అయాజ్, రమేష్, సాయికుమార్, నాగరాజు, కళ్యాణ్, ఆనంద్, నగేష్, గణేష్ పాల్గొన్నారు.

ఎమ్మెల్యేకు వినతి

వలిగొండ : మూసీ పెద్దకాల్వ నుంచి నాదం చెరువు వరకు కాల్వలో పేరుకుపోయిన గుర్రపుడెక్కను తొలగించడంతో పాటు గ్రామాభివృద్ధికి నిధులు కేటాయించాలని కోరుతూ మండలంలోని గోపరాజుపల్లి గ్రామస్తులు ఆ దివారం ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి ని హైదరాబాద్ లోని ఆయన కార్యాలయంలో కలిసి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో స ర్పంచ్ కీసర్ల ఉపేంద్ర సత్తిరెడ్డి, పాశం మహేందర్ రెడ్డి,మేడి పరమేష్ సంగిశెట్టి చంద్రయ్య, వల్లపు లింగస్వామి,భిక్షపతి , మో త్కూరు శ్రీరాములు, కేతం యాదయ్య , ఎల్లయ్య ,పాపయ్య, భిక్షపతి , వెంకటేశం శ్రీను పాల్గొన్నారు

యాదవ సత్రం నిర్మాణానికి సహకరించాలి

భువనగిరి : యాదగిరిగుట్టలో నిర్మించనున్న యాదవ సత్రం భవన నిర్మాణానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని శ్రీ కృష్ణ యాదవ సంఘం జిల్లా అధ్యక్షుడు పుట్ట వీరేశం అన్నారు. ఆదివారం పట్టణ కేంద్రంలో ఏర్పాటు చేసిన సంఘం ముఖ్య నాయకుల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. సమావేశంలో వెంకటేష్, బాలకృష్ణ, సురేష్, జక్కుల వెంకటేష్, ఐవీరేశం, శ్రీనివాస్ పాల్గొన్నారు.

బోసు రాజుకు సన్మానం

చౌటుప్పల్ : ఖమ్మంలో ఆదివారం నిర్వహించిన జనగర్జన సభకు వెళ్తున్న ఏఐసీసీ కార్యదర్శి బోసు రాజు మండల పరిధిలోని ఎల్లంబావి గ్రామం వద్ద కాసేపు ఆగారు. బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఆకుల ఇంద్రసేనారెడ్డి ఆధ్వర్యంలో ఆయనను సన్మానించారు. కార్యక్రమంలో దేవేందర్‌రెడ్డి, బాలంశేఖర్, శ్రీనివాస్, బండారు ప్రభాకర్‌రెడ్డి, నర్సింహ, మధన్‌రెడ్డి, వెంకటేశం పాల్గొన్నారు.

సంజయ్‌బాబుకు..

చౌటుప్పల్ : జిల్లా మత్స్యపారిశ్రామిక సహకార సంఘం చైర్మన్ నియమితులైన పాశం సంజ య్‌బాబు ఆదివారం ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్ర భాకర్‌రెడ్డిని కలిశారు ఈ సందర్భంగా సంజయ్ బాబును ఎమ్మెల్యే సన్మానించారు. కార్యక్రమంలో బాలరాజు, జంగారెడ్డి, ఇంద్రసేనారెడ్డి ఉన్నారు.

వృద్ధులు అధైర్య పడొద్దు

రాజాపేట : సమస్యల పట్ల వృద్ధులు అధైర్య పడొద్దని తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజన్ ఫోరం జిల్లా అధ్యక్షుడు శెట్టి బాలయ్య అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో సీనియర్ సిటిజన్ ఫోరం అధ్యక్షుడు బల్ల దామోదర్ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా బల్ల దామోదర్, ఉపాధ్యక్షుడిగా మిట్ట అంజయ్య, ప్రధాన కార్యదర్శిగా బిర్రు సుదర్శన్, సంయుక్త కార్యదర్శిగా జెల్ది రాములు, కోశాధికారి బోగ జ్ఞానేందర్, గౌరవ సలహాదారు ఎడ్ల బంగార్‌రెడ్డితోపాటు సభ్యులుగా సదర్శన్, లక్ష్మయ్య, దామోదర్, చంద్రశేఖర్, వీరస్వామిలను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో రాపోలు రామచంద్రారెడ్డి, వంచ ఉపేందర్‌రెడ్డి, సినియర్ సిటిజన్లు ధర్మ గోవర్ధన్‌రెడ్డి, నర్సయ్య పాల్గొన్నారు.

దరఖాస్తుల స్వీకరణ

గుండాల : మండలంలోని బ్రాహ్మణపల్లి, గుండాల గ్రామాల్లోని దివ్యాంగుల నుంచి ఉచిత బస్‌పాస్ కోసం ఆదివారం జనగామ డిపో బస్ విలేజ్ అధికారి బాబూరావు దరఖాస్తులను స్వీకరించారు. ఆయన వెంట పల్లెర్ల యాదయ్య, నరేందర్, ప్రభాకర్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత

అడ్డగూడూరు : మండల కేంద్రానికి చెందిన వేముల ఎల్లమ్మ ఇటీవల మృతి చెందింది. బాలెంల సైదులు ఆదివారం మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించి రూ.5వేల ఆర్థికసాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో బీరప్ప, యాదగిరి, చిన్నం రాములు పాల్గొన్నారు.

మోత్కూరు : మండలంలోని దత్తప్పగూడెం గ్రామానికి చెందిన గొలుసుల అరవింద్ ఇటీవల మృతి చెందాడు. ఎంపీ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి సహకారంతో రూ.25 వేల ఆర్థికసాయాన్ని ఆదివారం మాజీ ఎంపీటీసీ ఎలుగు పార్వతమ్మ యాదయ్య అందజేశారు. కార్యక్రమంలో రాయప్ప, చంద్రయ్య, శ్రీకాంత్, సతీష్, రాంబాబు, నరేందర్, నవీన్, మల్లేష్, అంజయ్య, భాస్కర్, అయిలయ్య పాల్గొన్నారు.

అన్నెపు పిచ్చమ్మకు..

మున్సిపల్ కేంద్రంలోని అన్నెపువా డకు చెందిన అన్నెపు పిచ్చమ్మ గత కొంత కాలంగా పక్షవాతంతో బాధపడుతూ వైద్యానికి డబ్బులు లేక ఇబ్బందులు పడుతున్న విషయాన్ని మన మో త్కూరు వాట్సాప్ గ్రూపు దృష్టికి తీసుకురాగా తక్షణమే స్పందించి గ్రూపు సభ్యులు, దాతలు రూ.22,500 సమకూర్చి ఆదివారం పిచ్చమ్మ కు మార్తె మంగమ్మకు అందజేశారు. కార్యక్రమంలో గ్రూపు సభ్యులు సూదగాని యాదగిరి, రిటైర్డ్ ఉద్యోగుల సంఘం కోశాధికారి వారాల యాదగిరి, ద బ్బెటి సోంబాబు, గంధం

సంక్షిప్త సమాచారం

శ్రీనివాసరావు, వెంకన్న, శ్రీనివాస్‌రెడ్డి, మత్స్యగిరి, రాంప్రసాద్, మెట్టు గణేష్, వెంకట్, మొరిగాల శ్రీనివాస్, కోమటి జనార్దన్ పాల్గొన్నారు.

గుండాల : మండలంలోని కొమ్మాయిపల్లి గ్రామానికి చెందిన తాండ్ర యాదగిరి రోడ్డు ప్రమాదంలో గాయ పడ్డాడు. బాధిత కుటుంబానికి ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి సహకారంతో ఆదివారం రూ.10 వేల ఆర్థిక సాయం అందజేశారు. కార్యక్రమంలో శంకరయ్య, రాములు, ఉప్పలయ్య, కృష్ణ, తాండ్ర కృష్ణ, అనిల్, హన్మంతు పాల్గొన్నారు.

కోలా శంకర్‌కు నివాళి

ఆలేరురూరల్ : మండంలోని కొలనుపాక గ్రామంలో ఆదివారం సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో కోలా శంకర్ వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి మామిడాల భిక్షపతి, నాగరాజు, సహదేవ్, అడవయ్య, బాలమల్లేష్, మోతిలాల్, సిద్దేశ్వర్ పాల్గొన్నారు.

బీమా పథకాలపై అవగాహన

మోత్కూరు : మున్సిపల్ కేంద్రంలో అసంఘటిత రంగానికి చెందిన డైవర్లకు ఆదివారం బీఆర్‌టీయూ ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమం, బీమా పథకాలపై అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో బీఆర్‌టీయూ నియోజకవర్గ బాధ్యులు గౌడిచర్ల సత్యనారాయణ గౌడ్ లారీ ఓనర్స్ అండ్ డ్రైవర్స్ అసోసియేషన్ యూనియన్ అధ్యక్షుడు సోమ నరేందర్ గుప్తా, గౌరవ అధ్యక్షులు ఎండీ మున్నీరోద్దిన్, తండ శ్రీశైలం, ప్రధాన కార్యదర్శి ఎండీ జాని, భాషా, బందెల శ్రీను, రాజేష్, అయిలయ్య, ఖయ్యూం, శ్రీనివాస్ పాల్గొన్నారు.

వైద్యులకు సన్మానం

మోత్కూరు : జాతీయ వైద్యుల దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆరాధ్య ఫౌండేషన్ ఆధ్వర్యంలో డాక్టర్లు కొత్తపల్లి వెంకటేశ్వర్లు, ఎల్.రఘువర్ధన్ రావు, గనగాని నర్సింహ, నర్సింగరావులకు సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆరాధ్య ఫౌండేషన్ చైర్మన్ తాడోజు వాణి శ్రీకాంత్‌రాజ్ , ఫౌండేషన్ సభ్యులు సైమన్, యాకయ్య, జహంగీర్, ఎస్.ఎన్.చారి, సోంబాబు గౌడ్, జి.నాగరాజు, కురుమేటి యాదయ్య, సాయి, సుమన్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు. మోత్కూరు మున్సిపల్ కేంద్రానికి చెందిన ప్రముఖ డాక్టర్, ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షుడు డాక్టర్ లక్ష్మీనర్సింహా రెడ్డిని ఆయన శిష్యులు ఆదివారం నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనంలో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉయ్యాల అంజయ్య, గట్టుప్పల సాయిలు, మల్లయ్య, సత్యనారాయణ, రంగయ్య, గణేష్, సీతారాంపురం చారి, పోచం రమేష్, యాదగిరి పాల్గొన్నారు.